

2లో

## వైసిపికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 18 శనివారం సంపుటి : 28 సంచిక : 122

# ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

- సీఐ దాసరి ప్రసాద్



అగ్ని న్యూస్,కొమరోలు:

సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కౌంటింగ్ ముగిసేవరకు మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీస్ స్టేషన్ నందు అన్ని పార్టీల రాజకీయ నాయకులకు అవగాహన కల్పిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ దాసరి ప్రసాద్ శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. శాంతి పరిరక్షణలో భాగంగా ఎలాంటి గొడవలకు పాల్పడినా, ప్రోత్సహించిన కార్యకర్తలపై, ఆయా పార్టీ నాయకులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని,కౌంటింగ్ ముగిసేవరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సందర్శించడం జరుగుతుంది,కనుక ఎలాంటి ఘర్షణలకు సృష్టించ కుండా, కేసుల బారిన పడకుండా శాంతియుతంగా ఉండాలి అని తెలిపారు. ఈ సమావేశం లో ఎస్ ఐ మధుసూదన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు



అగ్ని న్యూస్,గిద్దలూరు: పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్ లో శుక్రవారం గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్య వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ద్విచక్ర వాహనదారులకు సీఐ సోమయ్య జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. అలానే మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, మద్యం తాగి వాహనాలు నడపవద్దని, వాహనదారులను సిఐ సోమయ్య హెచ్చరించారు.

# గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ ఎస్టీలకు పనుల కల్పనపై దృష్టి సారించాలి




అగ్ని న్యూస్,మార్కాపురం:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ ఎస్టీలకు పనుల కల్పనపై దృష్టి సారించాలని డ్వామా పిడి అర్జునరావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ హాలులో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2లో

## బ్రహ్మంగారి భక్తులకు తప్పని అవస్థలు



- వసతి, నీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొన్న భక్తులు

అగ్ని న్యూస్,గిద్దలూరు: వైయస్సార్ కడప జిల్లా బ్రహ్మంగారి మఠంలో జరిగే శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్సవాలకు వెళ్లే భక్తులు శుక్రవారం గిద్దలూరులో తీవ్ర అసౌకర్యానికి,అవస్థలకు గురయ్యారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలకు వెళ్లేందుకు దూర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు రైళ్లు, బస్సులలో 2లో

## వైసిపికి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం: నియోజకవర్గ ప్రజలకు, వైఎస్ఆర్సిపి కి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి గిద్దలూరు ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు తరపున పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.మార్కాపురంలో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని, అన్నా రాంబాబు మంత్రి కావడం ఖాయమని చరిత్ర లో ఎన్నడు ఎరుగని విధంగా మార్కాపురం అభివృద్ధిలో రాంబాబు పాత్ర అనిర్వచనీయం గా ఉంటుంది అని అన్నారు. ఆస్తులు అమ్ముకొని అయినా మార్కాపురం అభివృద్ధి పదంలో నడిపిస్తారని మార్కాపురం ప్రజలందరూ నమ్ముతారని నాయకులు పేర్కొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ ఎస్టీలకు పనుల కల్పనపై దృష్టి సారించాలి

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఉపయోగపడే విధంగా ఫారం పాండ్‌లు, మొక్కల పెంపకం తదితర పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. గ్రామాలలో కచ్చితంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎన్ఆర్ఈజీఎస్ రోజువారి కూలీలకు సగటు వేతనం అందేలా పనులు చేయించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి కచ్చితంగా పని దినాలు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో ఏపీడి నిర్మలాదేవి, ఎంపీడీవో తోట చందన, ఏపీవో జీవరత్నం, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి భక్తులకు తప్పని అవస్థలు

మొదటి పేజి తరువాయి

గిద్దలూరు చేరుకుంటారు. ఈనెల 16 నుండి 18 వ తేదీ వరకు బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలు జరుగుతున్నాయి. దీంతో అక్కడి నుండి గిద్దలూరు ఆర్టీసీ డిపో వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలోబ్రహ్మంగారి మఠానికి తరలి వెళ్తారు.అయితే గిద్దలూరుకు చేరుకున్న భక్తులకు ప్రతి ఏటా రైల్వే స్టేషన్ ఎదురుగా గల రెవిన్యూ కార్యాలయ ఆవరణలో విశ్వబ్రాహ్మణ సంఘం తరపున అధ్యక్షుడు దత్తాచారి, దాతల ఆధ్వర్యంలో వసతితో పాటు భోజన, మంచినీటి సౌకర్యం కల్పించేవారు. అయితే ఈ ఏడాది ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా భక్తులకు వసతి, మంచినీరు, భోజన సౌకర్యాలు కల్పించేందుకు ఎవరు ముందుకు రాలేదు. రెవిన్యూ కార్యాలయ ఆవరణలో సౌకర్యాలు కల్పించేందుకు పలువురు దాతలు ముందుకు వచ్చినప్పటికీ రెవెన్యూ అధికారులు ససేమిరా అనడంతో దాతలు వెనక్కి తగ్గారు. శుక్రవారం బ్రహ్మంగారి దర్శనార్థం వచ్చిన పల్నాడు జిల్లాకు చెందిన బ్రహ్మంగారి భక్తులు గిద్దలూరు లో మండే ఎండలో  తహసిల్దార్ కార్యాలయంలో ఓ చిన్న చెట్టు కింద సేద తీరారు. భక్తులకు కనీసం మంచినీరు, నీడ కల్పించకపోవడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేశారు.






## నేలకొరిగిన వెలుగొండ వెంకటేశ్వర స్వామి ధ్వజస్తంభం

అగ్ని న్యూస్, కొనకనమిట్ల:మండలంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీ వెలుగొండ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఎన్నోసంవత్సరాలుగా ఉన్న ధ్వజస్తంభం నేలకొరిగింది. విషయం తెలుసుకున్న ఈవో    ఈదుల చెన్నకేశవరెడ్డి ఉన్నత అధికారులకు తెలియజేశారు.

## రైల్వే పోలీసులకు అభినందనలు తెలిపిన పొదిలి వ్యాపారి

### - పోయిన విలువైన వస్తువులను తిరిగి అందించిన  పోలీసులు






అగ్ని న్యూస్,పొదిలి: పట్టణానికి చెందిన కారంశెట్టి హరిక్రిష్ణ అనే వ్యాపారి ఈనెల 14న ఉజ్జయిని వెళ్ళి తిరిగి వచ్చే క్రమంలో తనతో పాటు ఉన్న 3 గ్రాముల బంగారపు కమ్మలు,లేడిస్ ఫ్యాన్సీ ఐటమ్ బాక్స్ లగేజ్ బ్యాగులో కనపడకపోవడం తో ఇదే విషయాన్ని రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసారు.దీంతో స్పందించిన రైల్వే పోలీసులు తమిళనాడు రాష్ట్రం కాట్ పాడి వద్ద గుర్తించి ఆ వ్యాపారి వస్తువులు భద్రపరిచారు.ఈ విషయాన్ని వ్యాపారికి సమాచారం ఇవ్వడంతో కాట్ పాడి వెళ్ళి తన విలువైన వస్తువులను తెచ్చుకున్నట్లు హరిక్రిష్ణా తెలిపారు. పోయిన వస్తువులు నాదగ్గరకు వస్తాయని ఊహించలేదని, రైల్వే పోలీసుల నిజాయితి కి వారి నిబద్ధతకు వ్యాపారి  హరిక్రిష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇరిగేషన్ కాలువకు మరమ్మతులు చేయించాలి

- ప్రజాసంఘాల నాయకులు టి.ఆవులయ్య



అగ్ని న్యూస్,గిద్దలూరు: ఇరిగేషన్ కాలువకు మరమ్మతులు చేయించాలని ప్రజాసంఘాల నాయకులు టి.ఆవులయ్య డిమాండ్ చేశారు.ఇరిగేషన్ పంట కాలువ పూర్తిగా చెత్తాచెదారం చెత్త చెదారం, ముళ్ళ కంపలతో పూడికలతో నిండిపోయిందనీ ఇక్కడా కాలువ ఉన్నదా?లేదా అనే పరిస్థితి ఏర్పడిందన్నారు. అధికారులు రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఈ కాలువలో ఉన్న చెత్తాచెదారం, ముళ్ళచెట్లను పుడికను తొలగించి యెడల భారీ వర్షాల సమయంలో సగిలేరు నుంచి ఇక్కడ వర్షపు నీరు ప్రవహించి భూగర్భ జలాలు కూడా పెరిగి ఈ ప్రాంతంలో మంచినీటి సమస్య, రైతుల పొలాలకు కూడా నీటి సమస్య తీరుతుందని తెలిపారు.

## జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా ఏపిఈఏపీ సెట్



అగ్ని న్యూస్,మార్కాపురం:స్థానిక డాక్టర్ సామ్యూల్ జార్జ్ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో మార్కాపురం కేంద్రంగా నిర్వహిస్తున్న ఏపిఈఏపీ సెట్ 2024 పరీక్ష ప్రశాంతంగా నిర్వహించబడుచున్నట్లు కళాశాల కార్యదర్శి అదిమూలపు విశాల్ తెలిపారు. గత రెండు రోజులుగా బైపీసీ స్ట్రీమ్ స్టూడెంట్స్ పరీక్ష రాస్తుండగా రేపటి నుండి ఎంపీసీ స్ట్రీమ్ స్టూడెంట్స్ ఎంట్రెన్స్ పరీక్ష కు హాజరు కానున్నారు అని విశాల్ తెలిపారు.దూర ప్రాంతాల నుండి హాజరయ్యే విద్యార్ధుల సౌకర్యార్థం ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ తెలియజేసారు. బేస్తవారిపేట, మర్కాపురం నుంచి వివిధ పరీక్షా కేంద్రాలకు ఉచిత బస్సౌకర్యం కల్పిస్తున్నామన్నామని విధ్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.వివరాలకు బేస్తవారిపేట ప్రాంతం వారు(ఉదయం 7 గంటలకు) పుష్ప కుమార్ 7386626904, వెంకటేశ్వరరావు 8499982123, సంప్రదించాలని తెలిపారు.మార్కపురం టౌన్ నుంచి ఉదయం 8.00 కి, మధ్యాహ్నం 1.30 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ నుంచి సెంటర్లకు బస్ సౌకర్యం అందుబాటులో ఉంటుందిఅని తెలిపారు.మరిన్ని వివరాలకు ఎస్ జి ఐ టి కళాశాల డీన్ డా. 6300426683 ను సంప్రదించ వచ్చు అని వారు తెలిపారు.

## తిరిగి ప్రయాణానికి బస్సులు లేక ప్రయాణికుల ఇబ్బందులు

- అమాంతం రేట్లు పెంచిన ట్రావెల్స్
- నామమాత్రంగా ఆర్టిసి స్పెషల్స్
- ప్రణాళిక లేదు అవగాహన అసలే లేదు
- ఆర్టీసీ తీరుతో నరకం చూస్తున్న ప్రయాణికులు







అగ్ని న్యూస్, పొదిలి: ఆర్టిసి అధికారులు ప్రయాణికులకు నరకం చూపిస్తున్నారు.ముందస్తు ఆలోచనగాని సరైన ప్రణాళిక గాని లేకుండా ప్రవర్తిస్తూ ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బందికి గురి చేస్తున్నారు.ప్రయాణికుల డిమాండ్ తగ్గట్టు బస్సులు నడుపుతామన్న ఆర్టిసి అధికారులు అసలు పట్టించుకొలేదు... మీ ఓటు మాకే అని తీసుకొచ్చిన రాజకీయ నాయకులు చేతులు దులుపుకున్నారు. ఈ ప్రాంతం నుంచి తెలంగాణ హైదరాబాద్ కు బాగా డిమాండ్ ఉంది.వేలాది మంది ప్రయాణికులు ఓట్లు వేయడానికి తరలివచ్చారు.దానికి తగ్గట్టు ఆర్టిసి అధికారులు బస్సులు నడపడంలో విఫలమయ్యారన్న విమర్శలు వినపడుతున్నాయి.రోజు కు ఒకటి రెండు స్పెషల్స్ పెట్టి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ట్రావెల్స్ బస్సులు ప్రయాణికున్ని నిలువునా దొచుకుంటున్న మాకేం సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈనెల 20వ తేది వరకు ఒక్క బస్సు కుడా ఖాళీ లేకపొవడం ట్రావెల్స్ ఒక సిటుకు 1800 నుంచి 3,000 వరకు వసూలు చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పొదిలి డిపొ వ్యవస్థను గాడిలో పెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. రాజకీయ నాయకులు ఓట్ల పండుగ అయిపొయింది మాకెందుకెలే అనుకొకుండా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ఆర్టిసి ప్రత్యేక బస్సులు నడిపేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అధిక శబ్దాలతో.. మితిమీరిన వేగంతో ద్విచక్రవాహనం నడిపితే సహించేది లేదు

- ఎస్ఐ పులి రాజేష్



అగ్ని న్యూస్, కంభం :అధిక శబ్దాలతో మితిమీరిన వేగంతో ద్విచక్రవాహనం నడిపితే సహించేది లేదని ఎస్ఐ పులి రాజేష్ హెచ్చరించారు. ఇప్పటికి 10 ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తొలగించి జరిమానాలు విధించారు. ఎక్కడైతే వాహనం పట్టుబడుతుందో అక్కడి నుండి పోలీస్ స్టేషన్ వరకు తోసుకుంటూ బండిని తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతిరోజు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగుతూనే ఉంటుందని కంభం ఎస్సై పులి రాజేష్ తెలిపారు. అంతేకాక హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం కూడా తగదని హెచ్చరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy





# రైలు కింద పశువులు పడితే పశు యజమానులపై కఠిన చర్యలు



అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు రైల్వే స్టేషన్ పరిధిలోని రైల్వే పరిసర గ్రామాలలో శుక్రవారం సాయంత్రం నంద్యాల ఆర్పీయఫ్ ఇన్స్పెక్టర్ ఈ నాగ భూషణ్,గిద్దలూరు ఎస్ఐ కె . పిచ్చి రెడ్డి, గిద్దలూరు సిబ్బంది తో గిద్దలూరు సోమదేవి పల్లి రైల్వే ట్రాక్ కు సమీపంలో గల పశు యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు . పశువులను మేత కొరకు పశువుల యజమానులు రైల్వే ట్రాక్ పై వదలడం వలన జరిగే ప్రమాదాలకు పశు యజమానులు బాధ్యత వహించాలని సూచించారు.గత వారం రోజులలో దాదాపు 20 బర్రెలు ప్రాణాలు కోల్పోయిన సంఘటన గురించి ప్రజలకు ముందస్తుగా జాగ్రత్త పరచడం జరిగింది.ఇటువంటి సంఘటన కు బాధ్యులయినా పశువుల యజమానులు పై రైల్వే చట్టపరమయినా చర్యలు తీసుకొనబడునని తెలియ జేశారు.ఈ చర్యల వలన ప్రజలు వారి విలువైన పశువుల ప్రాణాలు కోల్పోవడమే కాకుండావేగం గా వెళ్ళు చున్న రైలుడీ కొట్టడంతో రైలుకు కూడా అనేక సందర్భాలలో ప్రమాదం జరుగుతాయని తెలియ జేశారు. రైల్వే ప్రమాదాలలో చని పోయిన పశువుల యజమానులపై రైల్వే చట్టం ప్రకారం జైలు శిక్ష జరిమానా కూడా విధించ బడునని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ శేషయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)